# ప్రజల మాట ప్రగతి బాట

# మల్కాజిగిరి నియోజకవర్గం

## ఉత్తంనగర్‌లో నేడు రుద్రహోమం

గౌతంనగర్,అక్టోబర్12:గౌతంనగర్ డివిజన్ పరిధి ఉత్తంనగర్‌లోని దుర్గా జ్యోతిష్యాల యంలో శుక్రవారం ఉదయం 6గంటలకు భవానీ శంకర్ స్ఫటిక లింగం స్వామివారికి అభిషేకాలు, రుద్రహోమం నిర్వహిస్తామని మూగు నాగరాజు శర్మ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని స్వామివారి కృపకు పాత్రులుకావాలని తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు కృషి చేయాలి



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఏ. శైలజ

నేరేడ్‌మెట్, అక్టోబర్ 12: ప్రతి ఒక్క విద్యార్థినీవిద్యార్థులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శైలజ సూచించారు. గురువారం వాజ్‌పెయినగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో 'పిల్లల కోసం'అనే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శైలజ మాట్లాడుతూ జాతీయ సేవా విభాగంలో వలంటరీగా నమోదైన విద్యార్థినీవిద్యార్థులు చదువులో ఎవరైతే వెనుకబడి ఉన్నారో వారిని గుర్తించి సమయస్ఫూర్తిగా చదువులో సహాయం అందించాలని కోరారు. అనంతరం ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఎ. చంద్రయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఒక మొక్కను నాటి ఆ మొక్కను దత్తత తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా విభాగం అధిపతులు డాక్టర్ ఎస్ రమేశ్, డాక్టర్ జీఎన్. జగన్, జి. మల్లిక , కళాశాల అధ్యాపక బృందం డాక్టర్ ఎ. రచన, డాక్టర్ ఏ అహల్య తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య సేవలను విస్తరిస్తాం..



అల్వాల్ పీహెచ్‌సీలో కూకట్‌పల్లి జోన్ మెడికల్ ఆఫీసర్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

మల్కాజిగిరి, అక్టోబర్ 12: ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలను విస్తరిస్తామని కూకట్‌పల్లి జోన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామ్‌కుమార్ అన్నారు. గురువారం అల్వాల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఆరోగ్య సేవలను జోన్ మెడికల్ ఆఫీసర్ పరిశీలించారు. అనంతరం ఆయనను సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రసన్నలక్ష్మి, డాక్టర్ శైలజ, డాక్టర్ రాము, వీరయ్య పాల్గొన్నారు.



బతుకమ్మ పండుగ వేడుకలను అల్వాల్‌లోని ప్రభుత్వ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. గురువారం స్కూల్‌లో విద్యార్థులు, టీచర్లు బతుకమ్మ వేడుకలను ఆటపాటలతో వైభవంగా జరుపుకున్నారు.
–మల్కాజిగిరి, అక్టోబర్ 12

## స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు

గోల్నాక, అక్టోబర్ 12 : స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. గురువారం మున్సిపల్ కాలనీ, ఆకాశ్ నగర్ తదితర ప్రాంతాల్లో ఆయన పాదయాత్ర నిర్వహించి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కలుషిత మంచినీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలను స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా వెంటనే సమస్యలు పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పాస్టర్లు



మచ్చ బొల్లారం ఏకలవ్య గోపాల్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులను బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

# క్రైస్తవులకు అండగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం

మల్కాజిగిరి, అక్టోబర్ 12: క్రైస్తవులకు ప్రభుత్వం అండగా ఉంటుందని బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం నేరేడ్‌మెట్‌లో అల్వాల్ పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశంలో అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి తమ సమస్యలు పరిష్కరించాని కోరుతూ పాస్టర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవులు ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. విదేశాల్లో చదువుకునే విద్యార్థులకు రూ.20లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నామని అన్నారు. క్రిస్మస్ పండుగలకు గిఫ్ట్‌లతో పాటు క్రిస్మస్ ఫీస్ట్(డిన్నర్)ను ఏర్పా టు చేస్తున్నామని అన్నారు. మీకు సమస్యలు ఉంటే నేనే వచ్చి పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఉపాధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, పాస్టర్ బీ నవీన్, పాస్టర్ డేవిడ్, పాస్టర్ సుధాకర్, పాస్టర్ విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

### అమ్మ చెప్పిందనే.. ఉచిత వైద్య సేవలు

అమ్మ చెప్పిందని ప్రజలకు దుండిగల్‌లోని అరుంధతి దవాఖాన ద్వారా ఉచిత వైద్య సేవలు అందజేస్తున్నామని మర్రి రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ బీజేఆర్‌నగర్‌లో దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంలో భాగంగా దాదాపు 200మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. మరి కొంత మందిరి అరుంధతి దవాఖానకు రెఫర్ చేశారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లోకి.. వలసలు

మచ్చ బొల్లారం ఏకలవ్య గోపాల్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులను మర్రి రాజశేఖర్‌రెడ్డి గురువారం పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రమేశ్, శ్రీని వాస్, లక్ష్మీ నారాయణ, విజయ్, ఆనందరావు, నర్సింగ్ యాదవ్, వినోద్, పూర్ణ చందర్, అనిల్, సంతోష్ కుమా ర్, మదన్, సాయికుమార్, మనోజ్, ఉపేందర్, కార్తీక్, పవన్, విజయ్, జవీద్, రవీందర్‌రెడ్డి, శోభన్, సత్యనారా యణ, రమణరెడ్డి, ప్రశాంత్, ప్రభాకర్ పాల్గొన్నారు.



బీజేఆర్‌నగర్‌లో అరుంధతి దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంలో భాగంగా పాపకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

## బతుకమ్మ సంబురాలు



అడ్డగుట్ట ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ పండుగ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ వేడుకలను స్కూల్ విద్యార్థులు ఎంతో అట్టహాసంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. – అడ్డగుట్ట, అక్టోబర్ 12



బొల్లారం రిసాల బజార్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు,ఉపాధ్యాయులు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు.
–బొల్లారం,అక్టోబర్ 12:

# ఆశీర్వదించి గెలిపించండి



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందిత

బొల్లారం,అక్టోబర్ 12: కంటోన్మెంట్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందితను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని బీఆర్‌ఎస్ సీనియర్ మహిళా నాయకురాలు నివేదిత కోరారు.గురువారం ఏడో వార్డు పరిధి ఇన్‌ఫాంట్ జీసస్ కాలనీలో బోర్డు మాజీ సభ్యురాలు భాగ్యశ్రీ శ్యాంకుమార్ తో కలిసి పాదయాత్ర నిర్వహించారు.ఈ మేరకు స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు తేజ్‌పాల్,యశ్వంత్ కుమార్,రాజిరెడ్డి,వేణు గోపాల్ ,విజయ్,ఉమేష్,విశ్వనాథ్, గోపి, శేఖర్,మధు, లల్లూరామ్,మేటట,వీరమణి,సంధ్య,వనజ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన జవాబు దారీతనం

### ఆర్టీఐ మాజీ ప్రధాన కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వర్లు

ఖైరతాబాద్, అక్టోబర్ 12 : అధికారులు, ప్రజలకు మధ్య వారిధిగా సమాచార హక్కు చట్టం పనిచేస్తుందని సమాచార హక్కు ఉభయ రాష్ట్రాల మాజీ ప్రధాన కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎర్రమంజిల్‌లోని యూత్ ఫర్ యాంటి కరప్షన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాచార హక్కు చట్టం వచ్చిన తర్వాతే జవాబుదారితనం పెరిగిందన్నారు. యూత్ ఫర్ యాంటి కరప్షన్ అధ్యక్షులు పల్నాటి రాజేంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్యవర్గ సభ్యులు కోమటి రమేశ్ బాబు, బత్తిని రాజేశ్, సత్తార్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ వెంకటేశ్వర్లు